

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్


18 వ వసంతంలోకి





శనివారం 29 మార్చి 2025 పేజీలు 9


# వదల బొమ్మాళీ... వదల




ప్రగతి నగర్‌లో గృహ నిర్మాణ అనుమతితో కమర్షియల్ లాడ్జ్ నిర్మాణం

- 2 సంవత్సరాలు దాటినా కుర్చీని వదలని టీపీఎస్
- కార్పొరేషన్‌లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు
- ఒక్కో అంతస్తుకు ఒక్కో రేటు
- ఓసీలు రిలీజ్ చేస్తే పండుగే
- వసూళ్లు తప్ప అడ్డుకున్నది లేదు
- కమిషనర్లకు గిఫ్టులు
- కాకా పట్టడంలో మేటి
- షటిల్ సర్వీస్‌కే పరిమితం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్పెషల్ గ్రేడ్ కార్పొరేషన్ నిజాంపేట్ లో టీపిఎస్ ప్రశాంతి రాజ్యమేలుతోంది. సెప్టెంబర్ 22 లో ఇక్కడికి టీపీఎస్ అధికారిణిగా ప్రశాంతి బాధ్యతలు చేపట్టింది. అప్పటి నుండి నేటి వరకు కార్పొరేషన్ లో వందల్లో అక్రమ నిర్మాణాల వెలిశాయి. ఒక్కటంటే ఒక్క నిర్మాణాన్ని కూడా ప్రశాంతి నేలమట్టం చేయలేదు. ఇక పిర్యాదు వస్తె చాలు సదరు అధికారిని పండుగే అని చెప్పాలి. అదనపు అంతస్తులక్కు ఒక్కో రేటు చొప్పున వసూళ్లు చేయడం, ఓసీ లకు ఓ రేటు చొప్పున వసూళ్లు ఈమె నైజం. వచ్చిన వసూళ్ళ నుండి కమిషనర్లకు ప్రత్యేక గిఫ్టులు అందజేసి తన అదుపులో పెట్టుకుని ఆడిందే ఆటగా పాడింది పాటగా ఆమెకు చెల్లుబాటు గా సాగుతుంది. ఇక జనగామ మున్సిపాలిటీ లో కూడా విధులు నిర్వహిస్తూ షటిల్ సర్వీస్ చేస్తుంది. ఇప్పటికైనా సదరు అవినీతి అధికారినిపై ఏసీబీ నజర్ పెట్టాలని, సీడీ ఏం ఏ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఈమె పై బదిలీ వేటు వేయాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు. మిగతా 2లో

### గచ్చిబౌలి స్టేడియంలో ఉత్సాహంగా

# కరాటే చాంపియన్ షిప్ పోటీలు




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :
తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోనే క్రీడలకు ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి .పొన్నం ప్రభాకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ , రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథోరిటీ శివసేన రెడ్డి,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ గారు,ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్ ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి,జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహిం చుకోక పోవడం చాలా శోచనీయమన్నారు. మిగతా 2లో

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**




హయత్ నగర్, మేజర్ న్యూస్: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పాత గ్రామంలో ఉన్న చిన్న మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మతాలకు అతీతంగా పండుగలు సామరస్యంగా జరుపుకోవాలని తెలిపారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించు ఉపవాసం దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్, భాస్కర్ సాగర్, అమీర్, నవీద్, హలీమ్, పలువురు నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

### ఉద్యోగుల తొలగింపు ఊహాగానాలతో ఆందోళనకు గురవుతున్న

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు...

- ఆడకత్తెరలో పోకచెక్కవలే నలిగిపోతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
- తామేమి పాపం చేశామంటున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
- "ఏది న్యాయం....! ఏది ధర్మం అంటున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు"



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది అక్షరాల ప్రభుత్వ కార్యాల యాలు. ఈ కార్యాలయాల్లో ప్రతి రోజు సరియైన సమయంలోనే ముం దుగా కార్యాలయంలోకి అడుగు పెట్టెదిమాత్రం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే. అంతేందుకు ప్రతి రోజు ఉదయం ప్రభుత్వ కార్యా లయం తాళాలు తీసేది వీరే,చివరికి కార్యాల యానికి సాయం త్రం తర్వాత తాళాలు కూడ వేసేది మాత్రం కూడ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులదే. ప్రభుత్వ కార్యాల యాల్లో అన్ని తానైన ప్రతినిత్యం విధులు నిర్వహించే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నేడు కష్ట కాలం వచ్చిపడింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏప్పుడు పడితే, అప్పుడు విధులకు డుమ్మా కొట్టే ఛాన్సుగాని,సెలవుపెట్టె ఛాన్సుగాని పెద్దగా ఉండదు. వాస్తవానికి ప్రభుత్వ కార్యాలయ సమయం వేళల్లోకూడ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు,అదే ప్రభుత్వ కార్యా లయంలో పనిచేసే, రెగ్యూలర్ ఉద్యోగుల మాదిరిగా పూర్తి స్వేచ్ఛ ఉండదు. మిగతా 2లో

# గచ్చిబౌలి స్టేడియంలో ఉత్సాహంగా కరాటే చాంపియన్ షిప్ పోటీలు



**మొదటిపేజీ తరువాయి...** దేశ వ్యాప్తం గానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్‌గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సీఎం ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయమని తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు 29 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలు నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా ఈ కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకోసం ప్రతిపాదనలు అందించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య విధాన పరిషత్ పరిధిలోగల వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,స్పెషలిస్ట్ డాక్టర్లు,వైద్యాధికారులతో ఏర్పాటు చే సిన సమీక్షా సమావేశంలో డి.సి.హెచ్.డా. రాజేంద్రనాథ్‌తోకల్సి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఆసుపత్రుల్లో ఓ.పి.శాతం ఏక్కువగా ఉండాలని,ప్రసూతి వైద్యులు ఏక్కువగా సాధారణ కాన్పులకు ప్రాధాన్యత ఇవ్వాలని,వైద్యాధికారులు సమయ పాలనను పాటించాలన్నారు. జిల్లా పరిధిలోగల అన్ని ఆసుపత్రుల్లో మౌళిక వస్తువుల కల్ప,ఖాళీల వివరాలు,వైద్యుల కొరతను చేపట్టవల్సిన అంశాలపై జిల్లా కలెక్టర్ నిర్దేశం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలు కొనుగోలుకై ప్రతిపాదనలు పంపాలని,ఖాంట్రాక్ట్ వైద్యాధికారుల ఖాళీల వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగుల తొలగింపు ఊహాగానాలతో ఆందోళనకు గురవుతున్న

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు...

**మొదటిపేజీ తరువాయి...** రెగ్యూలర్ ఉద్యోగులుమాత్రం సాయంత్రం ఐదు దాటిం దంటేచాలు ఇంటి బాట పడతారు. అదే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుమాత్రం తమకు అప్పగించిన పనులు పూర్తి అయిన తర్వాతనే,సంబంధిత అధికారి అనుమతి తీసుకుని,ఇంటి బాటపట్టవల్సిందే. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇష్టంవచ్చినట్లు ఇంటికి వెళ్ళిపోతామంటే ఏమాత్రం కుదరదు. సంబంధివత అధికారులు తమకు అప్పగించిన విధులను అప్పగించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, సరియైన సమయంలోనే తమకు అప్పగించిన పనులను పూర్తిచేయవల్సిందే. ఏమాత్రం కాల యాపన జరిగితే, ఇక సంబంధిత అధికారినుంచి ఛీవాట్లు పడవల్సిందే. తమకు అప్పగించిన పనులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించి,సంబంధిత శాఖల అధికారుల మన్ననలను అందుకుంటున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొన్ని రోజులుగా తీవ్ర ఆందోళనకు గురిఅవుతున్నారు. ఏ ప్రభుత్వ శాఖల కార్యాలయంలోకి తొంగిచూసిన, ముందుగా విధుల్లోకి వచ్చేదిమాత్రం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే. కానీ.... ఆలాంటి వారి ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ అడుగు ముందుకువేసి, సుమారు 60 ప్రభుత్వ శాఖల్లో గత చాలా ఏళ్లుగా తమకు అప్పగించిన విధులను నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో సగం మేరకు దశలవారిగా తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన కసరత్తు చేస్తున్నట్లు అనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ కావడంతో, ఒక్కసారిగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో భయాందోళనలు నెలకుంటున్నాయి. అయినా తామేమి పాపం... చేశామని తమ మీద రాష్ట్ర ప్రభుత్వం పగబట్టడం ఎంతవరకు సమంజసమని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అసలే తమకు ఇచ్చే చాలిచాలనీ నెలసరి జీతాలతో నెట్టుకుంటూ,సంబంధిత అధికారులు తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నప్పటికి,తమనే ఉద్యోగాలనుంచి తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏందుకు టార్గెట్ చేసినట్లు అనే ప్రశ్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో నెలకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించిన విధులను,ఇతర విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించి,లబ్దిదారులకు సకాలంలో ప్రజల చెంతకు ప్రభుత్వ ఫలాలను చేర్చడంలో,ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తమవంతు కృషి చేస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ఏందుకు తమపట్ల సవతి తల్లి ప్రేమను చూయిస్తున్నట్లు అంటూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లోలోపలే
మధనపడుతున్నారు.

**అధికారులు అప్పగించిన విధుల నిర్వహణయే తమ తక్షణ కర్తవ్యం -ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు**

ప్రభుత్వ కార్యాలయంలో రెగ్యూలర్ ఉద్యోగులు నెలకు లక్ష రూపాయల జీతం తీసుకున్నప్పటికి,వారికంటే మరింత అధిక సమయంవరకు కార్యాలయంలోనే ఉండి,సంబంధిత అధికారి తమకు అప్పగించిన విధులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, వెనుకడుగు వేయకుండా,అన్ని ప్రభుత్వ శాఖల్లో అదనపు పని గంటలతో పనులన్ని పూర్తి చేయడంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే ముందుంటారన్నది జగమెరిగిన సత్యం. ఒక్క రోజు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గైర్హాజారు అయితే, ఇక ప్రభుత్వ కార్యాలయంలో ఫైళ్ళన్ని పెండింగ్‌లో పడినట్టే,ప్రజలుసైతం ఇబ్బందులకు గురికావల్సిందే.

**రాష్ట్ర ప్రభుత్వానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలనే ఉద్దేశ్యం ఏందుకు వచ్చినట్లు...?**

వాస్తవానికి ఔట్ సోర్సింగ్ వ్యవస్థవల్ల రాష్ట్ర ప్రభుత్వంమీద ఏలాంటి అదనపు భారం పడడంలేదు. ఏందుకంటారా.... అదే నేరుగా ప్రభుత్వమే ఉద్యోగాలను భర్తీచేస్తే,అందుకుతగ్గట్లుగానే,విధుల్లో చేరిన ఉద్యోగులకు అధికంగానే జీతాలను చెల్లించవల్సి వస్తోంది. అదే ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులను భర్తీచేస్తే, అందుకు భిన్నంగా నెలసరి జీతం కింద వీరికి కేవలం రూ. 17వేల లోపు జీతాలను ప్రభుత్వం ఏజెన్సీలద్వారా చెల్లిస్తున్న విషయం అందరికి తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళు చక...చక ....కదలాలన్న.... ఔట్ సోర్సింగ్ ఉద్యోగులదే ఎంతో కీలక పాత్ర ఉంటుంది. ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ఔట్ సోర్సింగ్ లేని కార్యాలయం ఉండదు. వారి పని తనానికి వెలకట్టలేము. నిత్యం తమకు అప్పగించిన విధులే సర్వస్వంగా భావించి,విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు,ఇటీవల ఉద్యోగుల తొలగింపు అనే పీడలాంటి కల వచ్చిపడింది. నిత్యం ఎంతో హాషారుగా విధులను నిర్వహించే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఒక్కసారిగా భయాందోళనలు నెలకున్నాయి. ఆకస్మాత్తుగా తమను మూకుమ్మడిగా ఉద్యోగాలనుంచి తొలగించేందుకు కసరత్తుచేస్తే, తమ బ్రతుకులు ఏం కావాలి.... తమ కుటుంబాలను ఏవిధంగా పోషించుకోవాలి....తమ పిల్లల భవిష్యత్తు ఏం కావాలి ..... అనే సందేహాలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను గత కొన్ని రోజులుగా పట్టిపీడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తమపట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా,మానవతాధృక్పథంతో స్పందించి, ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న ఉద్యోగాలనుంచి తమను ఏమాత్రం తొలగించకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి మొరపెట్టుకుంటున్నారు.


## పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది పాఠశాలలు మాత్రమే : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది పాఠశాలలు మాత్రమే నని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ రాజేందర్ రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫామ్ బీజ్ ప్రైమరీ స్కూల్ మూడవ బ్రాంచ్ ని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది పాఠశాలలు మాత్రమే అని వాళ్ళ బంగారు భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు పాటుపడాలని, భవిష్యత్తులో ఈ స్కూలు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల మహిళలు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తనంతరం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు నిర్మాణంలో ప్రైమరీ స్కూల్ లు ఎంతో దోహదపడతాయని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు మొదటి గురువు అయితే, విద్యను బోధించేవారు రెండవ గురువని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అశోక్,వేణు, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్, ప్రిన్సిపాల్ షనిలా అడ్రిన్ అకడమిక్ ఇంచార్జి శ్రద్ధ సింగ్, సీనియర్ నాయకులు భాస్కర్ రావు, రోహన్, శైలేందర్ రెడ్డి, కార్యకర్తలు,స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# వదల బొమ్మాళీ... వదల

**మొదటిపేజీ తరువాయి...**



గృహ నిర్మాణ అనుమతితో లాడ్జ్ నిర్మాణం
( ఇన్ సైడ్‌లో లాడ్జ్ లోని ఓ గది)


గ్రేటర్ హైద్రాబాద్ బ్యూరో, మనం న్యూస్, మార్చి 27: స్పెషల్ గ్రేడ్ కార్పొరేషనైన నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి రాజ్యమేలుతుంది.. ఇప్పటికే ఏసీపీ శ్రీనివాస్ అక్రమ నిర్మాణం వద్ద అవినీతి సొమ్మును ఆశించి ఏసీబీ కి చిక్కాడు. రెప్పపాటులో నాడు టీపిఏస్ ప్రశాంతి తప్పించుకుంది.. అయినా కూడా వసూళ్లలో మాత్రం ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. అందిన కాడికి దండుకోవడం, ఫిర్యాధు వస్తె చాలు వలిపోవడం, ఫిర్యాదు పైన చర్యలు తీసుకుందా అంటే వసూళ్లు తప్ప చేసింది లేదు..

**టాస్క్ ఫోర్స్ కు మంగళం**

2022 సెప్టెంబర్ లో నిజాంపేట్ కార్పొరేషన్ టీ పీ ఎస్ గా బాధ్యతలు చేపట్టిన ప్రశాంతి అనతి కాలంలోనే ఇక్కడ కమిషనర్ల ను మేనేజ్ చేయడంలో తన ప్రతిభా పాటవాలను అమలు చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమె వచ్చేంత వరకు కార్పొరేషన్ లో ఉన్న టౌన్ ప్లానింగ్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండేది. ఇందులో రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేవి. అయితే టాస్క్ ఫోర్స్ కారణంగా తనకు విలువ లేదని గ్రహించిన సదరు టీ పీ ఎస్ అధికారిని అప్పటి కమిషనర్ రామకృష్ణకు ఆపిల్ ఫోర్టీన్ ప్రో ఫోన్ కొనిచ్చి టాస్క్ ఫోర్స్ లేకుండా జాగ్రత్త పడ్డది. అప్పటి నుండి టౌన్ ప్లానింగ్ లో ఆమెదే రాజ్యాంగ సాగింది.

**200 పైగా అక్రమ నిర్మాణాలు - చర్యలు మాత్రం శూన్యం**

టీపిఎస్ ప్రశాంతి నిజాంపేట్ కార్పొరేషన్ లో బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుండి నేటి వరకు 200 కు పైగా అక్రమ నిర్మాణాల వెలిశాయి. టీ - ఎస్ బి పాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నిర్మాణాలకు షార్ట్ ఫాల్ పెట్టడం నెలల తరబడి పెండింగ్ లో ఉండటంతో నిర్మాణ దారులు చచ్చుకుంటూ అమ్మగారికి( ప్రశాంతి) కి ఎంతో కొంత సమర్పించుకునే వారు. ఇక రాజకీయ నేతల దగ్గరి నుండి పైరవీలు చేసి నిర్మించుకున్న అక్రమ నిర్మాణాలను వదల్లేదు. అధికార నేతలు సిఫార్సు చేసిన నిర్మాణాలకు ప్రతి పక్షాల పేరు చెప్పడం, ప్రతిపక్షాలు సిఫారస్ చేసిన నిర్మాణాలకు అధికార పార్టీ పేరు చెప్పి ఇబ్బందులకు గురి చేయడం ఆ తర్వాత చెప్పిన మొత్తం లంచంగా సేకరించడం ప్రశాంతి కి వెన్నతో పెట్టిన విద్య. ఇలా అదనపు అంతస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయలు తీసుకుందని ఆరోపణలు కోడై కూస్తున్నాయి. ఇదిలా ఉంటే నిర్మాణాలు పూర్తై డీవీయేశన్ ఉన్న నిర్మాణాలకు భారీ స్థాయిలో వసూళ్లు చేసింది. మొత్తానికి ప్రశాంతి నిజాంపేట్ కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ లో అవినీతి రారాణిగా వెలుగుతుంది.



OFFICE OF THE NIZAMPET MUNICIPAL CORPORATION
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TG-bPASS

LETTER OF APPROVAL FOR COMMENCEMENT OF WORK
INSTANT APPROVAL

వారంలో మూడు రోజులే స్పెషల్ గ్రేడ్ కార్పొరేషనైన నిజాంపేట్ కు పూర్తి స్థాయి టీ పీ ఎస్ లేకపోవడం గమనార్హం. ప్రశాంతి ఇటు నిజాంపేట్ తో పాటు జనగాం మున్సిపాలిటీ లో సైతం టీ పీ ఎస్ గా విధులు నిర్వహిస్తూ షటిల్ సర్వీస్ చేస్తుంది. ఇంత పెద్ద కార్పొరేషన్ కు పూర్తి స్థాయి టీ పీ ఎస్ లేకపోవడం ఇక్కడి అక్రమ నిర్మాణ దారులకు వరమేనని చెప్పాలి. కార్పొరేషన్ కు ముగ్గురు కమిషనర్లు మారినా కూడా ప్రశాంతి మాత్రం తన సీట్ను వదలడం లేదు. ఇప్పటికే ఇక్కడికి ఇతర జిల్లా నుండి టీ పీ ఎస్ కేటాయింపు జరగ్గా తనకున్న రాజకీయ పలుకుబడితో అపించుకోని ఆ సీట్లో తానే ఇంకొన్ని నెలలు కొనసాగాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికైనా ఏసీబీ నజర్ కేంద్రీకరించి ఈమె పై కన్నేయాలని , విజిలెన్స్ శాఖ విచారణ చేపట్టి ప్రశాంతి బాధ్యతలు చేపట్టాక ఇప్పటి వరకు ఎన్ని ఓసీ లు జారీ చేసింది . అన్ని సక్రమ మేనా లేదా విచారించి నిగ్గు తేల్చాలని, అంతేకాకుండా ప్రశాంతి ని ఇక్కడి నుండి సాగానంపాలని సీడీ ఏం ఏ ఉన్నతాధికారులను, జిల్లా కలెక్టర్ ను ఇక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్త చర్యలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్వేజనా ఫౌండేషన్ సీఈవో మాజీ ఐఏఎస్ జనార్దన్ రెడ్డి









హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): దేశంలోని సుమారు 15 లక్షల పాఠశాలల్లో 26 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారని, వేలాది కాలేజీల్లో కూడా లక్షలాది మంది విద్యార్థులు కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారని, వీరందరికీ రహదారి భద్రత విషయమై అవగాహన తప్పనిసరి అవసరమన్నారు మాజీ ఐఏఎస్, సర్వేజనా ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి. రోడ్ ట్రాఫిక్ రెగ్యులేషన్స్ పై భారత ప్రభుత్వ ట్రాన్స్ పోర్ట్ అండ్ హై వేస్ శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా లో శుక్రవారం 28-3-2025 న జరిగిన ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుజరాత్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, మహారాష్ట్ర లోని ఆయా రోడ్డు రవాణా సంస్థల్లోని ఉన్నతాధికారులు, మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్స్ , పోలీస్ శాఖ ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న అధికారులకు గత నాలుగు రోజులుగా ట్రాఫిక్ రెగ్యులేషన్స్ పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణాలు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ తో పాటుగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, తొందరగా వెళ్లాలని రెడ్ సిగ్నల్స్ ను అతిక్రమించడం, రాంగ్ రూట్ లో వెళ్లడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడంతో పాటుగా ర్యాష్ డ్రైవింగ్ కూడా కారణాలన్నారు. మన దేశంలో రోడ్డు ప్రమాదాల వలన ఏటా ఒక లక్ష 40 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల వలన మనుషులు చనిపోకూడదని, ఒక్క క్షణంలోనే కుటుంబాలను చిన్నాభిన్నం చేసే ఈ ప్రమాదాలు కేవలం మనుషుల నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ప్రపంచంలోనే భారతదేశం రెండో అతిపెద్ద రహదారులున్న దేశమని, 67 లక్షల కిలోమీటర్ల రోడ్ నెట్ వర్క్ కలిగివుండి, 26 కోట్ల ద్విచక్ర వాహనాలు, అయిదు కోట్ల నాలుగు చక్రాల వాహనాలు తిరుగుతున్నాయన్నారు. ప్రపంచంలోని మొత్తం వాహనాల సంఖ్యలో ఇండియాలోని వాహనాల సంఖ్య ఒక్క శాతం అయినప్పటికీ ప్రమాదాల్లో మాత్రం 11 శాతం వుంది. భారతదేశంలో ప్రతిరోజూ సుమారు 1400 రోడ్డు ప్రమాదాల్లో 474 మంది చనిపోతున్నారని, గంటకు 55 ప్రమాదాలు జరుగుతుంటే 20 మంది చనిపోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి మనుషులు తమ కుటుంబాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఏ. గురువారెడ్డి ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన సర్వేజనా ఫౌండేషన్ ఏర్పాటు చేశామని, గూగుల్ ప్లే స్టోర్ లోని స్టాప్ రోడ్ ఆక్సిడెంట్స్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుంటే రోడ్డు భద్రతకు సంబంధించిన 24 ప్రశ్నలు వుంటాయని, వాటిల్లో సరియైన సమాధానాలు రాసిన వారికీ ప్రతి నెల ఒక లక్ష రూపాయల నగదు బహుమతిని అందిస్తున్నామని డాక్టర్ జనార్దన్ రెడ్డి అన్నారు.

రోడ్డు భద్రతలను పాటించే విషయంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా లో గతంలో ఎంతో మంది అధికారులకు ఎన్నో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిచినప్పటికీ, ఈసారి స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు ఏప్రిల్ 19న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒక అవగాహనా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. ట్రాఫిక్ పట్ల విద్యార్థుల్లో అవగాహన ఏర్పడితే ఆ జాగ్రత్తలు వారు జీవితాంతం పాటిస్తారన్నారు.

కార్యక్రమంలో సర్వేజనా ఫౌండేషన్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ సిద్దార్థ్, సీఓఓ ప్రవీణ్, సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డాక్టర్ బి. వెంకట్ రెడ్డి, భారత రవాణా మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి అరవేంద్ర కుమార భాస్కర్, సి. హెచ్. తిలక్, రవాణా శాఖకు చెందిన వివిధ రాష్ట్రాల అధికారులు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనస్థలి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా

- క్రాంతి హిల్స్ కాలనీలో పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
- క్రాంతి హిల్స్ కాలనీ పర్యటనలో కార్పోరేటర్ రాగుల
- కార్పోరేటర్ ను సత్కరించిన క్రాంతి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయలు నిదులు తెప్పించి కాలనీలలో అన్ని రకాల మౌళిక సదుపాయలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీల పర్యటనలో భాగంగా క్రాంతి హిల్స్ కాలనీని సందర్శించి అక్కడ ఉన్న పార్క్ స్థలాన్ని పరిశీలించారు. పార్క్ స్థలం కబ్జాకు గురి కాకుండా జిహెచ్ఎమ్‌సి అధికారులతో చర్చించి ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని, త్వరలోనే పార్క్‌కు కావాల్సిన అన్ని రకాల ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు చేయించి పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత పాలకులు అభివృద్దిని మరిచారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ది చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని రాగుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు వీధుల్లో రోడ్లు కావాలని కాలనీ వాసులు కోరడంతో త్వరలోనే సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు. కాలనీల వాసులు కాలనీలో లో ప్రెషర్‌వాటర్ వస్తున్నాయని తెలపడంతో కాలనీలో పైప్‌లు పెట్టి కార్లు కడగడం లాంటి పనులు చేయవద్దని, నీటిని వృధా చేయవద్దని కాలనీకి లో ప్రెషర్ రాకుండా చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సత్తిరెడ్డి, కోశాధికారి మనోహర్, ఉపాధ్యక్షులు యం. శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, రామానుజమ్, మోహన్‌రెడ్డి, మల్లేశం, కాంగ్రెస్ నాయకులు సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 31న 'కపిలవాయి' సాహిత్యపురస్కారాల ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః శతాధిక గ్రంథకర్త డాక్టర్ కపిలవాయి లింగమూర్తి 97వ జయంతి వేడుకను డా.కపిలవాయి లింగమూర్తి సాహిత్య కళాపీఠం (నాగర్‌కర్నూల్) ఆధ్వర్యంలో ఈనెల 31న రవీంద్రభారతిలో సాయంత్రం 5గం.లకు నిర్వహిస్తున్నారు. ఈమేరకు సంస్థ ఉపాధ్యక్ష, కార్యదర్శులు -డా.కే.కృష్ణమూర్తి,కపిలవాయి అశోక్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. గున్న అండాలమ్మ ఎడ్యుకేషన్, కల్చరల్‌సొసైటీ,రెడ్డి దుష్యంత్‌రెడ్డి (అమెరికా) సౌజన్యాన్ని ప్రకటిస్తుందన్నారు. పురస్కార గ్రహీతలు వీరే-ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి(2023),డాక్టర్ కొల్లోజు కనకాచారి(2024) ,కపిలవాయి కిశోర్‌బాబు,భార్గవీదేవి సాహిత్యపురస్కారగ్రహీతలు-వల్లభాపురం జనార్ధన(2023), వనపట్ల సుబ్బయ్య(2024). ఈ వేడుకకు ఆచార్య సాగి కమలాకరశర్మ సభాధ్యక్షత వహిస్తారు. సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాజీ మంత్రి, దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ, మామిడి హరికృష్ణ, నామోజు బాలాచారి,తల్లోజు ఆచారి, డా.గున్నరాజేందర్‌రెడ్డి, ఎన్.దిలీపాచారి, డా.సంగిశెట్టి శ్రీనివాస్ -అతిథులుగా హాజరవుతారు. ఈ సందర్భంగా సుమారు 20మంది వర్ధమాన కవులు, కవయిత్రులతో కవిసమ్మేళనం ఉంటుందన్నారు. పెద్దూరి వెంకటదాసు, ఎస్వీ రఘువీర్ ప్రతాప్, డా.చందోజీరావులు కవిసమ్మేళనం నిర్వహిస్తారు. ఈ వేడుకను విజయవంతం చేయాలని సాహితీప్రియులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డా.కే.కృష్ణమూర్తి, కపిలవాయి అశోక్‌బాబు కోరారు.

## ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నానని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా గాగిల్లాపూర్ తాండా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్ జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రజల మన్ననలు పొందుతూ నాయకులుగా ఎదగాలి : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి కార్యకర్త నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరి ష్కారా నికి కృషి చేస్తూ ప్రజా మన్న నలు పొం దుతూ, నాయ కులు గా ఎదుగుతూ ముందు ముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సూచించారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద సతీష్ రెడ్డిని శాలువాద సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసీ నాయకులు బొబ్బ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఏ ఎస్ టెంట్ హౌస్‌ను ప్రారంభించిన ..
### కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్



కొండాపూర్ ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ క్రాంతివనం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "ఏఎస్ టెంట్ హౌస్,ఈవెంట్ ఆర్గనైజర్స్" ను శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ లను శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు విషయంలో వినియోగదరులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షైక్ అఖిల్ పటేల్, అదిల్ పటేల్, జమీల్ పటేల్, మహమ్మద్ ఖదీర్, ఇర్ఫాన్ పటేల్, ఫర్హాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు జి.బలరాం, ప్రధాన కార్యదర్శి బి.బాలరాజు కోశాధికారి జి.పరమేష్, ఇతర కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మాదిగ చైతన్య సంక్షేమ సంఘం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో పి.సాయిలు, కె.యాదగిరి, ఏ.అంజనేయులు, కె.గోపాల్ జీ.యాదగిరి ఏ. సత్యనారాయణ, డప్పు రవీందర్, పి. శ్రీహరి జీ.రామ్మూర్తి, కే.రాజు, జి. ఉపేందర్, ఏ.చింటూ, ఏ.వెంకటేష్, కమిటీ గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన

- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి
- పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు . అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి ,డి ఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఈ ప్రశాంత్ ,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పద్య నాటకం సార్వ జనీనం






వనస్థలిపురం,మేజర్న్యూస్ః తెలుగు నాట అనాదిగా ప్రదర్శిస్తున్న పద్య నాటకం ఇప్పుడు సార్వజనీనమైనదని, ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నారో అక్కడ ఈ నాటకం తరుచూ ప్రదర్శించబడుతున్నదని, పూర్వం ప్రతి ఇంటా ఈ పాండవోద్మోగం నాటకంలోని పద్యాలు మారు మోగు తుండేవని దక్షిణ మధ్య రైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి. రామకృష్ణ అభివర్ణించారు. గత గురువారం హైదరాబాద్ అలకాపురి శృంగేరి మఠంలో భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా వారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, అలకాపురి శృంగేరి మఠం సహకారంతో చోడేశ్వర నాట్య మండలి ప్రదర్శించిన తిరుపతి వెంకట కవుల పాండవోద్యోగంలోని పాండవుల ఉపప్లావ్య ఘట్టం రసికులను ఆలరించింది. ఈ ప్రదర్శన ప్రారంభానికి ముందు జరిగిన సభకు సి. రామకృష్ణ ముఖ్య అతిధిగా విచ్చేశారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ అనాదిగా పద్య నాటకాన్ని దేవాలయాలు ఆదరిస్తున్నాయని, తిరునాళ్లు, జాతర ఉత్సవాల సమయంలో ఈ నాటకాలను ప్రదర్శించడం వలన అవి బహుళ ప్రచారం పొంది ప్రపంచ రంగ స్థలంపై తెలుగు పద్య నాటకం అత్యున్నత స్థానాన్ని అందుకోగలిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయి సేవా సమితి నిర్వహించే సేవా కార్యక్రమాన్ని కొనియాడుతూ రంగస్థలానికి కూడా వారి సేవలను అందించడం సంతోషకరమైన పరిణామమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సత్య సాయి సేవా సమితి ప్రతినిధి కూచిమంచి సూర్యనారాయణమూర్తి, శృంగేరి శంకర మఠం దర్మకర్త శ్రీనివాస్ అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదర్శించబడిన సదరు నాటకంలో శ్రీ కృష్ణుడుగా మన్నె సర్వేశ్వర్‌రావు, ధర్మరాజుగా బి. నారాయణ స్వామి, భీముడుగా మంతోజు శాల్వాచారి, అర్జునుడుగా పులిగడ్డ మంగపతిరావు, నకులుడుగా మల్లాది వెంకటరమణ, సమదేవుడుగా మరదాపు రామమోహనరావు, ద్రౌపదిగా పి. సావిత్రి నటించి ప్రేక్షకుల మెప్పును పొందారు. ఈ నాటకానికి ఎస్. భాస్కర్‌రావు సంగీతాన్ని, బాపనపల్లి పరమేశ్వర్ మేకప్‌ని, కళాకారుడైన బి.టి ప్రసాద్ ఫోటో గ్రాఫర్‌గా తమ విధులను చక్కగా నిర్వహించారు. మల్లాది వెంకటరమణ అంతా తానై ఈ నాటకాన్ని సమర్ధవంతంగా నిర్వహించగా మల్లాది సాయి హరీష్ వారికి సహకారం అందించారు.

## శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



కాప్రా, మేజర్ న్యూస్ :చలివేంద్రాలు బాటసారుల దహార్తిని తీర్చేందుకు దోహదపడతాయని కాప్రా సర్కిల్ బిజెపి నాయకుడు కన్నబోయిన రమేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని సైనిక్ పూరి చౌరస్తా బస్టాప్ వద్ద ఎర్పాటు చేసిన చలివేందాన్ని అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం శ్రీ గంగా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బీర్రు మల్లయ్య మాట్లాడుతూ యువకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు బాధ్యతగా ముందుకొచ్చి చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.భాస్కర్ రెడ్డి,కే ఎల్ నారాయణ రెడ్డి, ప్రభు లింగం,అనిల్, పలువురు సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సావిత్రీబాయిపూలే సంస్థ' ఇఫ్తార్ విందు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఐటీ కోర్సు ఇనిస్టిట్యూషన్‌లో ఇఫ్తార్ పార్టీ ఘనంగా జరిగింది. సావిత్రీబాయి పూలే మహిళాసేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకురాలు డాక్టర్ బెల్లం మాధవి ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది.మహేశ్వరం వెంకటేశ్వర్లు టెక్కిఫౌండర్, బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్,గోల్డ్‌మ్యాన్ సూర్యాభాయ్,ఫైజల్ ఖాన్,కే.ప్రవీణ్‌గౌడ్,లక్ష్మీసమాజసేవకురాలు,కవిత, వాణి, నవనీత(సావిత్రీబాయిపూలే ఆర్గనైజేషన్)..అతిథులుగా పాల్గొన్నారు. హిందూముస్లీంల ఐక్యతకు ఇఫ్తారు పార్టీలు చిహ్నంగా నిలుస్తాయని డాక్టర్ బెల్లం మాధవి పేర్కొన్నారు. సావిత్రీబాయి పూలే ఆర్గనైజేషన్ ద్వారా తాము ఎన్నో సేవాకార్యక్రమాలు, మహిళాసంక్షేమం,మహిళా ఆర్థిక ,రాజకీయ సాధికారతకు తమ సంస్థ ఎంతో కృషిచేస్తుందని బెల్లం మాధవి పేర్కొన్నారు.

## తెల్లూరి భువన క్రిష్ణ, భువిక కృష్ణ లకు నర్తన బాల ఉగాది పురస్కారం





ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : శ్రీమయూరి నృత్యాలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక వేడుకలు జరిగాయి. 'శ్రీవిశ్వవసు నామా ఉగాది బాల నృత్యోత్సవం' ఘనంగా నిర్వహించారు. బాలలకు నర్తన బాల ఉగాది పురస్కారాలు ప్రదానం చేసారు. ఆర్గనైజర్ ఆర్ఎస్ఎస్ రాంకుమార్ ఈ వేడుకను నిర్వహించారు. తెల్లూరి భువన క్రిష్ణ, భువిక కృష్ణ కవలలు ఈ పురస్కారాలను అందుకున్నారు.తెల్లూరి మురళీకృష్ణారెడ్డి–అనూషారెడ్డిల సంతానం ఈ కవలలు. సంఘమిత్ర స్కూల్లో 4వ తరగతి చదువుతున్నారు ఈ బాలలు. హంస కూచిపూడి కళానిలయంలో నృత్యం నేర్చుకున్నారు. నృత్యగురువు ప్రశాంతి.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్‌మెంట్‌పై ముందస్తు ఓరియంటేషన్ సమావేశం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి ,రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సహకారంతో,రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానెల్‌మెంట్‌పై శుక్రవారం గాంధీ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమావేశ మందిరంలో ముందస్తు ఓరియంటేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారి డా.జె.వెంకటి పాల్గొని ప్రసంగిస్తూ 30 బెడ్స్ ఆపైనున్న ఆసుపత్రులన్నియు ఆరోగ్యశ్రీ కింద రిజిస్ట్రేషన్ చేసుకుని,పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీకింద ఏంపానేల్‌మెంట్‌కోసం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చాలా సులభతరమైన ప్రొసిజర్స్‌ను చేపట్టిందన్నారు. ఆరోగ్య శ్రీ ట్రస్ట్ జి.ఎం.డా. రాంబాబు,తానా అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు పాల్గొని ప్రసంగిస్తూ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఏంప్యానెల్‌మెంట్‌కోసం ప్రొసీజర్స్ సులభతరం చేసిందని,ఇంకా 25బెడ్స్ హాస్పిటల్స్‌కూడా ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కింద ఎంప్యానల్‌మెంట్ చేసుకోడానికి అనుమతులు ఇవ్వల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్స్,ప్రోగ్రాం ఆఫీసర్స్,ఎస్.పి.హెచ్.ఓ.లు,జక్కుల రాములు,నరసింహా, డిప్యూటీ డెమో తదితర అధికారులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను కాపాడి భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చేయాలి

## వరల్డ్ వాటర్ డే కార్యక్రమం,లో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి






ఉప్పల్ జోన్ మేజర్ న్యూస్ ప్రతినిధి: నిలువలను కాపాడుతేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించిన వారిగా మిగులుతామని ఉప్పల్ కార్పొరేటర్ మందుమూల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నీరు అనేది భవిష్యత్తులో అత్యంత విలువైనదిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు.నీటిని ఎంత పొదుపుగా మనం వాడుకుంటే.. భవిష్యత్ తరాలకు అంత నీటిని అందించిన వారిగా చరిత్రలో మిగిలిపోతామన్నారు.
వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు ఉప్పల్ లోని కచ్చేరి ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. లిసేవ్ వాటర్.. సేవ్ లైఫ్‌లి అనేది అందరి నినాదం కావాలన్నారు.భూమి పైన గాలి ఎంత ముఖ్యమో.. నీరు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి డీజీఎం రజనీకాంత్ రెడ్డి, సత్యనారాయణ గారు, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ గారు ,సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, సోమ్ బాలమణి గారు , నాగారం వెంకటేష్,మాసెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, మధు చారి, ముదిగొండ రవి, మంద సుమన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,హరి యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, గిరి ముదిరాజ్, బాబి,పాల్గొన్నారు.

# కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### మూడోసారి అధ్యక్షుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన పి. గోవర్ధన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి కోర్ట్ బార్ సోసియేషన్ కు గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా పి గోవర్ధన్ రెడ్డి వరుసగా మూడోసారి భారీ మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఏ.సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. భీమయ్య , జాయింట్ సెక్రెటరీగా హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా సైపుల్ల షరీఫ్ లు ఎన్నికయ్యారు. మహిళ సెక్రటరీగా ఎం.లావణ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సురేష్ కమ్మెటలు తమ సమీప ప్రత్యర్థులపై గెలుపొందినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది సుభాష్ గుప్తా తెలిపారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా జె అఖిల రావు, సిహెచ్ అర్చన గౌడ్, కళ్యాణి, తన్నీరు శ్రీకాంత్,పద్మావతి, రామకృష్ణ, భాను ప్రసాద్ లు ఎన్నికైనట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఏప్రిల్ మొదటి వారంలో బాధ్యతలు స్వీకరించనుంది. నూతన కార్యవర్గం ఏడాది కాలం పదవిలో కొనసాగనున్నది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు న్యాయవాదుల సంక్షేమానికి, కోర్టులో కావాల్సిన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

## మాధవ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధి మాధవ నగర్ కాలనీ లో 33 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ పనులను చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ ప్రజలకు కమ్యూనిటీ హాల్ ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ, నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేపట్టాలని సూచించారు.త్వరలోనే మాధవ నగర్ రోడ్ నెంబర్ 3 నుండి లక్ష్మీ గణేష్ నగర్ వరకు సీసీ రోడ్డు పనులు మొదలవుతా యని తెలిపారు.చంపాపేట్ డివిజన్ పరిధిలోని బస్తీల్లో కాలనీలో మిగిలి ఉన్న సిసి రోడ్ నిర్మాణ పనులు త్వరలోనే చేపడతామని తెలిపారు. డివిజన్ లో అన్ని కాలనీ లలో బస్తీలలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాలనీ సభ్యులు బెనర్జీ, అనసూయ, చందు నాయక్, శంభూ ప్రసాద్, ముత్యాలు, ప్రేమ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, పాండయ్య, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, వేణు గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుల, ఆదాయ ధ్రువీకరణ పాత్రలు జారీలో ఆలస్యం వద్దు

### బహదూర్ పురా తహసీల్దార్‌కు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి



చార్మినార్, మేజర్ న్యూస్: కుల, ఆదాయ ధ్రువీకరణ పాత్రలు జారీలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని బహదూర్ పురా తహసీల్దార్ చంద్రశేఖర్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నేత పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కు శుక్రవారంనాడు కలసి ఓ వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు కావాల్సిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం జారీ చెయ్యడం లో కొంత ఆలస్యమవుతోందని ఫిర్యాదులు వస్తున్నాయని పులిపాటి రాజేశ్ కుమార్ తెలియజేశారు. నిజమైన అర్హులకు లబ్ధిచేకూరాలంటే ఈ కుల, ఆదాయ ధ్రువీకరణ పాత్రలు జారీలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ గౌడ్ కు పులిపాటి రాజేశ్ కుమార్ వినతించారు. పథకం కోసం దళారులకు డబ్బులిచ్చి మోసపోవద్దని, ఆన్ లైన్లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు పులిపాటి రాజేశ్ కుమార్ సూచించారు. కావాల్సిన పత్రాలు ఆన్లైన్ లో అప్లై చేసి నేరుగా తహసీల్ధార్ ఆఫీసులో సబ్మిట్ చెయ్యాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్ధార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సుమారు 3500 అప్లికేషన్స్ వొచ్చాయని అందులో 2500 కుల, ఆదాయ ధ్రువీకరణ పాత్రలని జారీ చేసాం అని చెప్పారు, అలాగే ప్రజలు ఆన్లైన్ సెంటర్లలో, మీ సేవ కేంద్రాలలో అధిక డబ్బులు చెల్లించొద్దు అని కోరారు. తహసీల్ధార్ గారిని కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ జి.కన్నయ్య లాల్, అబేద్ అలీ, అలీ షాన్, ప్రశాంత్, శ్రీకాంత్, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 'సీఎంఆర్ఎఫ్' ను అర్హులైన పేదలు సద్వినియోగం చేసు కోవాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సూచించా రు. మౌలాలి భరత్ నగర్ కు చెందిన బలరాం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. తనకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ బాధితుడు 'సీఎంఆర్ఎఫ్' కు దరఖాస్తు చేసు కున్నాడు. బలరాం దరఖాస్తును పరిశీలించి న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సహాయ నిధిద్వారా రూ 20,500 మంజూరు చేశారు. సంబంధిత చెక్ ను శుక్ర వారం మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ బాధితుడి కుటుంబీకులకు అంద జేశారు.

## ఘనంగా బీఎస్పీ నేత దాగిల్ల దయానందరావుకు సన్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సామాజిక తత్వవేత్త , ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో పర్యావరణవేత్త బహుజన ఉద్యమకారుడు దాగిల్ల దయానందరావు బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ గా ఎన్నికైన సందర్భంగా ఘనంగా అభినందన సభ నిర్వహించారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయనను డాక్టర్ సిహెచ్ భద్ర , సంస్థ సలహాదారులు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈరోజు తెలుగు రాష్ట్రాలలో బహుజనవాదం ఒక అగ్నిపర్వతంల ముందుకు సాగుతుందన్నారు. ఈ కీలక సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం మాన్యశ్రీ కాన్షిరామ్ ఈ దేశంలో ఎవరూ చేయలేనని త్యాగాలు చేశారని అన్నారు. బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి ఆశయాలను గత 30 సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తూ ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకొని దయానందరావు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా దయానందరావు మాట్లాడుతూ... ఎప్పుడూ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ముందు తీసుకెళ్లడానికే పని చేస్తాను తప్ప నా వ్యక్తిగత ఎజెండా కోసం జెండా కోసం పని చేయననీ చెప్పారు. బహుజన రాజ్యాన్ని పర్యావరణ ఉద్యమాన్ని సమానంగా తీసుకుని వెళ్తానని అన్నారు. భవిష్యత్తులో యువత పెద్ద ఎత్తున బిఎస్పి లోకి రావాలి తెలంగాణ గడ్డమీద మన బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని ఈ సందర్భంగా మీ అందరికీ పిలుపునిస్తున్నాను అన్నారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొని దయానందరావు గారిని అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్తలు నిఖిల్ రిజ్వాన్ శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణ రాజేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు' మత సామరస్యతకు ప్రతీక : నందికంటి శ్రీధర్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇఫ్తార్ విందులు మత సామరస్యతకు ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. గురువారం రాత్రి మౌలాలి డివిజన్ పరిధి లోని ఉల్ఫత్ నగర్ మసీదు కమిటీ అధ్య క్షుడు హబీబుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతి థిగా హజరైనారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన ప్రత్యేక ప్రార్ధనలో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస ధీక్షలు చేస్తున్న స్ధానిక ముస్లింలకు ఆయన పండ్లు తినిపించారు. అనంతరం నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ...ఇఫ్తార్ విందులు స్నేహాభా వాన్ని, ఐక్యతను పెం పొందిస్తాయన్నారు. రంజాన్ పండుగను అందరూ కలిసి మెలిసి సంతో షంగా, ఘనంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, ఇబ్రహీం, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, సాధిక్, సాబేర్, సంతోష్ గుప్తా, గౌలీకర్ దినేష్, నవాబ్ పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేడ్కర్ ల ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టుబడిన రెండున్నర కిలోల గంజాయి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉస్మానియా డెంటల్ హాస్పిటల్ పరిధిలో నారాయణగూడ ఎక్సైజ్ అధికారులు చేపట్టిన రూట్ వాచ్ లో రెండున్నర కిలోల గంజాయి పట్టుబడింది. ఎక్సైజ్ సూపరిం టెం డెంట్ ఎన్ శ్రీనివాసరావు ఆదేశా నుసారం నారాయణగూడ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కల్పన శుక్రవారం సిబ్బం దితో కలిసి రూటు వాచ్ చేపట్టారు. ఈ సమయంలో వాహనంపై తరలి స్తున్న రెండున్నర గంజాయిని పట్టుకున్నారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకా రం కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కు పంపారు. ఈ ఘటనలో రెండు సెల్ ఫోన్లు ,రెండు వాహనాలను స్వాధీనం చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు వెంకటేష్, వెంకటేశ్వర్లు, సిబ్బంది కొండలరావు , సంజయ్ కుమార్ , దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంస్థల ఎదుగుదలకు తోడుగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ గృహ ఆర్థిక సంస్థ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, మార్చి 19-20, 2025న గుజరాత్ లోని ఐహబ్‌లో నిర్వహించిన రెండు రోజుల నూతన వ్యాపార ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా సామాజిక వ్యాపారాలను ప్రోత్సహించడానికి తన కట్టుబాటును మరింత దృఢంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ - ఇర్మా సామాజిక మార్గదర్శక కార్యక్రమం మూడో విడత ముగింపు కార్యక్రమంగా నిర్వహించబడింది. భారత గ్రామీణ నిర్వహణ సంస్థ అనుబంధ సామాజిక వ్యాపారాలు మరియు వ్యాపార వృద్ధి కేంద్రం ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ కొత్త ఆవిష్కరణలు, మరియు స్థిరమైన అభివృద్ధిపై పనిచేస్తున్న సామాజిక సంస్థలకు పెట్టుబడిదారులు, పరిశ్రమ నాయకులతో అనుసంధానమయ్యే వేదికగా నిలిచింది. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, సామాజిక మార్గదర్శక కార్యక్రమానికి క్రియాశీలంగా మద్దతు ఇస్తోంది. గత రెండేళ్లలో ఈ కార్యక్రమం ద్వారా నలభై ఏడు నూతన వ్యాపారాలు విజయవంతంగా అభివృద్ధి చెందాయి. వీటిలో ఇరవై మూడు వ్యాపారాలకు ప్రాథమిక పెట్టుబడి అందించబడింది. మార్గదర్శకత్వం, పరిచయ అవకాశాలు కల్పించడం ద్వారా, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహించడమే కాకుండా, గ్రామీణాభివృద్ధి మరియు సమగ్ర ఆర్థిక వృద్ధికి తన మద్దతును కొనసాగిస్తోంది. ఈ సంవత్సరం, ఈ కార్యక్రమానికి మూడు వందలకుపైగా దరఖాస్తులు అందాయి. వీటిలో యాభై ఏడు వ్యాపారాలు ప్రాథమిక శిబిరం కోసం ఎంపిక చేయబడ్డాయి. కఠినమైన పరిశీలన అనంతరం, ముప్పై ఒక వ్యాపారాలు అభివృద్ధి కేంద్రానికి ఎంపికయ్యాయి. చివరిగా, ఇరవై నాలుగు పెట్టుబడికి సిద్ధమైన సంస్థలు రెండు రోజుల కార్యక్రమంలో ప్రధాన విచారణ మండలి ముందు తమ వ్యాపార ప్రతిపాదనలను సమర్పించాయి. ఈ కార్యక్రమం ద్వారా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, సామాజిక ప్రయోజనం కలిగిన కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి తన సహకారాన్ని అందిస్తోంది.

# యువతకు ఉపాధి, మహిళా సాధికారతకు కృషి

**- అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి జగదీశ్ యాదవ్**

**- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ నియామకం**



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : యువతకు ఉపాధితో పాటు మహిళా సాధికారత కు కృషి చేస్తామని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి జగదీశ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను నియమించారు. శుక్రవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనకు రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అఖిల భారత రాష్ట్ర శాఖ ఉగాది తరువాత శిక్షణ తరగతులు, అలాగే యాదవ పిల్లలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. యాదవ యువత కు స్టారప్ కింద రూ. 25 లక్షలు ఆర్థిక సాయంఅందజేయనున్నట్లు పేర్కొన్నారు. యాదవ పిల్లలకు హైందవ స్కూల్స్, కాలేజీలలో ఉచిత బోధన అందించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 21న అఖిల భారత యాదవ మహాసభలను మధ్య ప్రదేశ్ లోని ఓర్చ, జూన్ నెలలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మహిళలకు ఎంపవర్ మెంట్ కింద ప్రత్యేక స్కీములు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో మేకల లలిత, నీలం శ్రీనివాస్, సురేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. రంజాన పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ లో సీనియర్ నాయకులు రశీద్ ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మా శాకిర్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ ఆ అల్లా చల్లని చూపుతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## విజెఐఎంలో అంతర్జాతీయ సదస్సు







నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్ లో స్థిరమైన వ్యాపార సరళిలో భవిషత్తు వాణిజ్య వ్యవహారాల నిర్వహణ అనే అంశంపై 7 వ అంతర్జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ బి. జె రావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో నిపుణులు అందించే సలహాలు, సూచనల వలన విద్యార్థులకు నెట్ వర్కింగ్ అవకాశాలను తెలుసుకునే అవకాశంముందని అన్నారు. అలాగే స్థిరమైన వ్యాపార విధానాల కోసం కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు, విద్యావేత్తలతో విద్యార్థులు కలుసుకునే అవకాశముందని అన్నారు. ఈ సదస్సు వలన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో జరుగుతున్న అనేక విషయాలపై అవగాహనా కలుగుతుందని అన్నారు. విశిష్ట అతిథి డా. అరేలీనే గొంజాలెస్, మరియానో మరికోస్ స్టేట్ యూనివర్సిటీ, ఫిలిప్పీన్స్ మాట్లాడుతూ వ్యాపారాలు స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను ఎక్కువగా గుర్తిస్తునందున, నైతిక పద్ధతులకు అనుగుణంగా మార్కెటింగ్ వ్యూహాలను ఎలా పునర్నిర్మిం చుకోవచ్చున్న దాని గురించి ఈ సమావేశం విలువైన సలహాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ, విజ్ఞాన జ్యోతి, కోడె దుర్గాప్రసాద్, డైరెక్టర్ డా. భరత్ భూషణ్ సింగ్, దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్యానెల్ డిస్కషన్స్ సధనకర్త డా.రావినాథ్, కన్వీనర్స్ డా. వినీత్ దాని, డా. అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:భగత్ సింగ్ నగర్ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరే టర్ శ్రవణ్ తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో రూ 23 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ..భగత్ సింగ్ నగర్ లో పార్క్, బస్తీ దావఖానా, భూగర్భ డ్రైనేజీ లైన్, రః 75 లక్షలతో కల్వర్ట్, వాటర్ వాల్వ్, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, చైన్ లింక్ మెష్ తదితర అభివృద్ధి పనులను ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. స్థలాల రెగ్యులరైజేషన్ సమస్య పరిష్కారం కోసం ఎమ్మార్వోను ఈ బస్తీ కి తీసుకుని వచ్చామన్నారు. నూతనంగా స్ట్రీట్ లైట్స్, కరెంటు పోల్స్ వేయించినట్లు చెప్పా రు. పిల్లల ఆట వస్తువులు, మహిళా భవన్ తదితర పనులను తొందర్లోనే పూర్తి చేస్తామ ని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, బీజేపీ నాయకులు సంతోష్, శ్రీదేవి, మురళి, నందు, మాధవ్, విమ్మలమ్మ, కమల, మరిదోనా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# లేఖిని కథల లోగిలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :లేఖిని సంస్థ రచయిత్రుల కథలు “ కథల లోగిలి ‘గా పుస్తమకంగా మన ముందుకు వచ్చింది. 37 కథలు ఈ పుస్తకంలో ఉన్నాయి. అత్తలూరి విజయ లక్ష్మి డాక్టర్.ఆలూరి విజయ లక్ష్మి డ్డాక్టర్ అమృత లత డాక్టర్ ముక్తేవి భారతి అత్తలూరి విజయ లక్ష్మి ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి రేణుకా అయోలా అద్దేపల్లి జ్యోతి గురజాడ శోభా పేరిందేవి సరస్వతి కరవది డాక్టర్ కందేపి రాణీ ప్రసాద్ కొందపల్లి నీహారిణి లలితావర్మ ..కథలు ఉన్నాయి. కొత్త రచయిత్రులకు కూడా ఈ సంకలనంలో చోటు దక్కడం విశేషం. లేఖిని అధ్యక్షురాలు అత్తలూరి విజయ లక్ష్మి సంల్పానికి అభినందనలు చెప్పక తప్పదు. మానవ సంభందాలు కుటుంబ జీవనం సమాజం జీవన ఘర్షణ ఈ కథల్లో కన్పిస్తుంది.


## బర్డ్స్ ఐ వ్యూ చిత్రకళా ప్రదర్శన యువ కళాకారులకు కొత్త అవకాశాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : యువ మరియు అభివృద్ధి చెందుతున్న కళాకారుల కోసం నిధులు సమీకరించేందుకు బన్యాన్ హార్ట్ స్టూడియో నిర్వహిస్తున్న “బర్డ్స్ ఐ వ్యూ” చిత్రకలాప్రదర్శన ప్రస్తుతం మాధాపూర్, స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో జరుగుతోంది. మార్చి 30 వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో 40 మంది కళాకారుల 100కిపైగా కళా కృతులు ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శనలో బన్యాన్ హార్ట్ స్టూడియో ఆర్కైవ్‌లోని ప్రత్యేక కళాకృతులతో పాటు, అనేక ప్రముఖ కళాకారుల సహాయంతో కూడిన అరుదైన సేకరణలు ప్రదర్శించబడ్డాయి. ఇది సృజనాత్మకత, నూతనతను పురిగొల్పే కళా వేడుకగా నిలుస్తోంది. ఈ ఉదాత్తమైన కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు, ఒక ప్రత్యేక సాయంత్రం సమావేశం ఏర్పాటు చేయబడింది. చంద్ర భట్టాచార్జీ, డి గాయత్రి, గిగి స్కేరియా, కె లక్ష్మి కిరణ్, కొదండరావు తెప్పల, మహేష్ బాలిగా, మనస ప్రివా, రమేష్ గొర్జల, రవీందర్ రెడ్డి, సుజిత్ ఎస్ ఎన్, టీ వెంకన్న, వీర్ మున్షీ, వినితా కరీమ్, వినోద్ దరోజ్ లాంటి ప్రముఖ సమకాలీన కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా సమకూర్చే నిధులు, బన్యాన్ హార్ట్ స్టూడియో తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, కొత్త కళాకారులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు, మరియు సమకాలీన కళాకారులకు ఒక సృజనాత్మక వేదికను అందించేందుకు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా చిప్ప సుధాకర్ మాట్లాడుతూ, “బర్డ్స్ ఐ వ్యూ ఒక ప్రదర్శన మాత్రమే కాదుఇది ఒక ఉద్యమం. కళాప్రేమికులు, సేకరణకర్తలు మరియు మద్దతుదారులు ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. ఇది అభివృద్ధి చెందుతున్న కళాకారులకు ఊహా శక్తిని అందించగల సామర్థ్యం కలిగిన కార్యక్రమం” అని తెలిపారు.

# గీతంలో ముగిసిన జాతీయ కార్యశాల

**దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు**



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 26 నుంచి 28 వరకు 'పదార్థాల నిర్మాణ విశ్లేషణ కోసం ఎక్స్-రే విక్షేపం'(ఎక్స్-రే డిఫ్రాక్షన్ ఫర్ స్ట్రక్చరల్ అనాలిసిస్ ఆఫ్ మెటీరియల్స్) అనే అంశంపై మూడు రోజుల జాతీయ వర్క్ షాపును విజయవంతంగా నిర్వహించింది. దీని ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించి, దేశం నలుమూలల నుంచి తరలివచ్చి, ఇందులో పాల్గొన్న ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యశాల ఎక్స్-రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతుల యొక్క లోతైన అన్వేషణను అందించింది. నిపుణుల ఉపన్యాసాలతో పాటు ఆచరణాత్మక శిక్షణ జతకలిసి, ఇందులో పాల్గొన్న వారికి నిర్మాణాత్మక విశ్లేషణలో అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసింది. ఐఐటీ హైదరాబాదులోని మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫసర్ రంజిత్ రామదురై ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త, శిక్షకుడిగా వ్యవహరించారు. ఎక్స్-రే డిఫ్రాక్షన్, డిఫ్రాక్టోమీటర్ జ్యామితి, అధునాతన పీక్ విశ్లేషణ పద్ధతుల యొక్క ప్రాథమిక సూత్రాలను ఆయా ప్రతినిధులు తెలుసుకున్నారు. దీనికి అదనంగా, ఎక్స్ఆర్డీ డేటాను వివరించడానికి అవసరమైన స్ట్రక్చరల్ రిఫైన్మెంట్ టూల్స్, సాఫ్ట్ వేర్ లపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. ఈ మూడు రోజుల నిర్విరామ కార్యక్రమంలో ప్రతినిధులందరినీ ఉత్సాహంగా ఉంచడమే గాక, ఎంతో విలువైన సమాచారాన్ని,బోధనానుభవాన్ని అలుపెరగకుండా పంచిన ప్రొఫెసర్ రంజిత్ రామదురైని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా దుశ్శాలువ, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. నిర్మాణాత్మక, ప్రభావవంతమైన అభ్యాస అనుభవాన్ని అందించిన ఈ కార్యశాల ను భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె.విజయానందిని, డాక్టర్ సయాన్ చౌదని సమన్వయం చేయశారు. ఈ మూడు రోజుల కార్యశాలలో దేశవ్యాప్తంగా పలువురు పరిశోధకులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఎక్స్-రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతులలో శిక్షణ పట్ల వారు తమ సంతృప్తిని వ్యక్తం శారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో విద్యా, పరిశోధన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.

# హంగామా ఓటీటీలో కొత్త థ్రిల్లర్ 'ఎవరు ఎప్పుడు ఎక్కడ' విడుదల

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు ప్రేక్షకులను ఉత్కంఠలోకి తీసుకెళ్లేందుకు హంగామా ఓటీటీ తన కొత్త అసలైన ధారావాహిక 'ఎవరు ఎప్పుడు ఎక్కడ' ను విడుదల చేసింది. పీ.ఎస్. రావు దర్శకత్వం వహించిన ఈ ధారావాహికను పీ. శ్రీనివాసప్ప నిర్మించగా, కె3 సినీ క్రియేషన్ సంస్థ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది.ఈ నేర కథాంశంలో ధన్య బాలకృష్ణన్, ఆశు రెడ్డి, కౌశల్ మండ, రోహిణి, రామ్ ప్రసాద్ ముఖ్య పాత్రలు పోషించారు. కథనం వరుస హత్యల చుట్టూ తిరుగుతుంది, వీటి వెనుక ఉన్న అసలు నిందితులను గుర్తించేందుకు కేంద్ర నేర పరిశోధనా సంస్థ విచారణ ముమ్మరంగా సాగుతుంది. ఈ విచారణలో అగ్రశ్రేణి నేర పరిశోధన అధికారి కౌశల్ కీలక పాత్ర పోషిస్తాడు. దొంగతనం, మోసం, నిషేధిత ప్రేమ వంటి ఆసక్తికరమైన అంశాలతో రూపొందించిన ఈ ధారావాహిక, ప్రతి మలుపులో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉంటుంది.

ఈ ధారావాహిక మొత్తం ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగించేలా రూపొందించబడింది. అగ్రశ్రేణి నేర పరిశోధన అధికారి కౌశల్, వరుస హత్యల కేసును ఛేదించే క్రమంలో మర్మమైన వ్యాపారవేత్త విక్రమ్ వర్మపై అనుమానం పెంచుకుంటాడు. అతని వ్యక్తిగత జీవితం, అతను కలిసిన వ్యక్తులు, గతంలో జరిగిన సంఘటనలు అన్నీ ఈ కేసుకు అనుబంధంగా కనబడటంతో కథ మరింత మలుపులు తిరుగుతుంది. ఒక్కసారి నిజం బయటపడిందనుకున్న తరుణంలోనే మరో సంచలన ఒప్పుకోలు మర్మాన్ని మరింత క్లిష్టంగా మార్చుతుంది.ఈ ధారావాహికలో ప్రధాన పాత్ర పోషించిన ధన్య బాలకృష్ణన్ మాట్లాడుతూ,నా పాత్ర భావోద్వేగంగా ఎంతో తీవ్రతను కలిగి ఉంది. కథలో నా పాత్ర మారుతూ ఉండటం, ఆమె ఆలోచనా విధానం అర్థం చేసుకోవడం, ఈ పాత్రను సజీవంగా చేయడం నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది."ఆశు రెడ్డి మాట్లాడుతూ,

"ఈ కథలోని అనూహ్య మలుపులు, పాత్రల మధ్య ఉన్న సంబంధాలు ఈ ధారావాహికను మరింత ఆసక్తికరంగా మార్చాయి. ప్రతి భాగం కొత్త మర్మాన్ని తెరపైకి తెచ్చేలా ఉంటుంది."

కౌశల్ మండా తన అనుభవాన్ని వెల్లడిస్తూ,"న్యాయం కోసం పోరాడే నేర పరిశోధన అధికారి పాత్ర పోషించడం ఎంతో సవాలుతో కూడుకున్నది. ఈ కథలో నా పాత్ర మోసం, కుట్రల మధ్య పోరాడుతూ నిజాన్ని వెలికితీసేందుకు చేసే ప్రయత్నాల చుట్టూ తిరు గుతుంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ కథనాన్ని ఆస్వాదిస్తారు."రోహిణి ఈ ప్రాజెక్టుపై తన అభిప్రాయాన్ని తెలియ జేస్తూ "కథలోని భావోద్వేగ వ్యూరిత వైన పరిణామాలు, ఆసక్తికరమైన పాత్రలు ఈ ధారావాహికను ప్రేక్షకులకు మరింత చేరువ చేస్తాయి."దర్శకుడు పీ.ఎస్. రావు మాటల్లో




ఈ కథను తెరపైకి తీసుకురావడం సవాలు, కానీ అదే సమయంలో ఆసక్తికరమైన అనుభవం. కథను మరింత ఉత్కంఠభరితంగా రూపొందించేందుకు నటీనటులు, సాంకేతిక బృందం అందరూ ఎంతో కష్టపడ్డారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా ఈ ధారావాహిక రూపొందించాం."మార్చి 27, 2025 నుంచి హంగామా ఓటీటీలో ప్రత్యేకంగా ప్రసారం అవుతున్న ఈ ధారావాహిక టాటా ప్లే బింజ్, వాట్చో, బి ఎస్ ఎన్ ఎల్, ప్లేబాక్స్ టీవీ, రైల్ వైర్ బ్రాడ్బ్యాండ్, ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ప్లే, డోర్ టీవీ వంటి మాధ్యమాల్లోనూ అందుబాటులో ఉంది. హంగామా డిజిటల్ మీడియా అధిపతి సిద్ధార్థ్ రాయ్ మాట్లాడుతూ,"తెలుగు ప్రేక్షకులకు ఉత్తమమైన అసలైన కంటెంట్ అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం. 'ఎవరు ఎప్పుడు ఎక్కడ' ద్వారా ఉత్కంఠభరితమైన కథనంతో కొత్త అనుభూతిని అందించగలమని నమ్ముతున్నాం."హంగామా ఓటీటీ, బాలీవుడ్ హంగామా, హంగామా కళాకారుల వేదిక, హంగామా ఆటలు వంటి విభాగాల ద్వారా విభిన్న వినోద అనుభవాలను అందిస్తోంది.హంగామా ఓటీటీలో ప్రదర్శితమైన 'ఎవరు ఎప్పుడు ఎక్కడ' ధారావాహికను చూసి ఈ ఉత్కంఠభరితమైన మర్మంలో మునిగిపోండి!

# ఆదర్శం...ఈ మిత్ర బృందం

**- ఆమె...మరణించినా.. - మా మైత్రి మరుపురాని మధుర జ్ఞాపకం**

**- అపరాజిత సేవా సమితి ఆశ్రమంలో ఘనంగా 'శర్వాణి' జయంతి**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తమ స్నేహితురాలు తమను విడిచి దూరంగా అనంతలోకాలకు తరలి పోయినా, ఆమెను మరువలేని స్నేహితురాళ్ళు తన పుట్టిన రోజును (జయంతి) అనాథపిల్లల నడుమ ఘనంగా నిర్వహించారు. అనాథ పిల్లల నడుమ కేక్ కట్ చేసి వారికి తినిపించడమే కాకుండా, తమ స్నేహితురాలి పేరిట అన్న దానం నిర్వహించారు. మరి కొందరికి ఆదర్శంగా నిలిచారు ఈ స్నేహబృందం. వీరే మల్కాజిగిరికి చెందిన అలేఖ్య,సాహితి, శివాని, శర్వాణి. ఈ నలుగురు మంచి స్నేహితులు.స్నేహమేరా జీవితం..స్నేహమేరా శాశ్వతం...అంటూ చిన్ననాటి వీరి స్నేహం ఆనందంగా కొనసాగింది. వీరి స్నేహాన్ని చూసి కాలానికి కన్నుకుట్టిందేమో...? ఆకస్మాత్తుగా శర్వాణి వీరిని విడిచి కానరాని లోకాలకు తరలి పోయింది.తమ తోటి స్నేహితురాలు శర్వాణి తమను వీడి పోయినా ఆమె జ్ఞాప కార్థంగా ప్రతి యేటా ఆమె పుట్టిన రోజును ఈ స్నేహితురాళ్ళు జరుపుకుంటున్నారు. తమ స్నేహితురాలు తమ మధ్య లేకున్నా ఆమె జన్మదిన వేడుకను తోటి స్నేహితురా ళ్ళు జరుపుకోవటం చాలా అరుదైన సంఘట న. అంతే కాకుండా ఆమె జయంతి రోజున ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మంచి మిత్రులుగా మిగిలారు...ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ స్నేహ బృందం. శుక్రవారం అలేఖ్య,సాహితి, శివాని, మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని అపరాజిత సేవా సమితి ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న బాలికల మధ్య శర్వాణి జయంతిని ఘనంగా నిర్వహించారు. బాలికల ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేయించి,వారికి తినిపించి తమ స్నేహితురాలు శర్వాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం. బాలికలకు అన్నదానం నిర్వహించి వారికి స్నేహితురాలి జ్ఞాపకార్థంగా మంచినీటి బాటిల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా అలేఖ్య, సాహితి, శివాని,మాట్లాడుతూ...తమ తోటి స్నేహితురాలు తమ మధ్యన లేకున్నా, ఆమె పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్య జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా...గౌలీకర్ దినేష్ జన్మదిన వేడుక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ కమిటీ జాయింట్ సెక్రటరీ గౌలీకర్ దినేష్ కుమార్ తన జన్మదిన వేడుక ను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఎమ్మెల్యే, తన కార్యాలయంలో దినేష్ చేత కేక్ కట్ చేయించి, ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటుగా బీఆర్ఎస్ నాయకులు దినేష్ కు బర్త్ డే గ్రీటింగ్స్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేతలు, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, ఏకే మురుగేష్, రావుల అంజయ్య, సత్తయ్య, సిద్ధిరాములు, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ శైలేంధర్, గణేష్, నవాబ్, కాశీ తదిత రులు పాల్గొన్నారు

## పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ లోకానికి తీరని లోటు

**మృతుని కుటుంబానికి అపోస్తలిక్ చర్చి సభ్యుల సంతాపం**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దైవ సేవకులు, పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి క్రైస్తవ లోకా నికి తీరని లోటు అని మౌలాలి ఈస్ట్ ప్రగతి నగర్ అపోస్తలిక్ చర్చి పాస్టర్ బి.దేవసహా యం అన్నారు. క్రైస్తవ లోకానికి ఎనలేని సేవ చేసి, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రఖ్యాతలు పొందిన పాస్టర్ ప్రవీణ్ అకాల మరణం తమను కలచివేసిందన్నారు. పాస్టర్ ప్రవీణ్ నిరంతరం దైవసన్నిధిలో కాలం గడుపుతూ, ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరించే వారని, ఆయన మమ్మల్ని అందరిని వదలి వెళ్ళడం ఎంతో బాధగా ఉందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఏసు ప్రభువును ప్రార్ధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి అపోస్తలిక్ చర్చి పాస్టర్ దేవసహాయం, చర్చి సభ్యులు కె.ప్రసన్న, బి.విల్సన్, ఎం.మోహన్ రావులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు.

## 2025 ఒటిటి ప్లే అవార్డ్స్ లో రానా దగ్గుబాటి, ప్రియా మణి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశం అంతటా అత్యుత్తమ ప్రదర్శనకారులను మరియు కథకులను సత్కరించిన ఈ కార్యక్రమంలో టాలీవుడ్ నటులు ప్రధాన అవార్డులను అందుకున్నారు, రానా దగ్గుబాటి, ప్రియా మణి మరియు ప్రదీప్ మద్దాలి వరుసగా ఉత్తమ టాక్ షో హోస్ట్, ఉత్తమ హాస్య నటుడు (సినిమా) ఉత్తమ దర్శకుడు (సిరీస్) అవార్డులను గెలుచుకున్నారు. ది రానా దగ్గుబాటి షోకు అవార్డు గెలుచుకున్న రానా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినప్పటికీ, షోలో అంతర్భాగమైన భార్య మిహీకా దగ్గుబాటి అతని తరపున అవార్డును అందుకున్నారు. ఇంతలో, ఆహా షో భామకలాపం 2 లో తన నటనకు ప్రియా మణి అవార్డును గెలుచుకుంది, ఆమె ఫ్యామిలీ మ్యాన్ %ూ%1 సహనటులు మనోజ్ బాజ్పాయ్ మరియు నీరజ్ మాధవ్ సమక్షంలో ట్రోఫీని అందుకుంది. ఆమెను ఉత్సాహపరిచిన దక్షిణ నటులు నిమిషా సజయన్, జ్యోతిక, వేదిక మరియు పార్వతి తిరువోతు, మూడవ ఎడిషన్ ఒటిటి ప్లే అవార్డులలో ప్రధాన విభాగాలను కూడా గెలుచుకున్నారు.

## సాయి అలేఖ్య ఉగాది పురస్కారాల ప్రదానం నేడు..

ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్ :తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాయి అలేఖ్య సంస్థ ఆధ్వర్యంలో విశ్వవాసు నామ ఉగాది పురస్కారాలు 2025, ఉగాది బాల, గురు వందన పురస్కారాల ప్రధానోత్సవం ఈనెల 29న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు సాయి అలేఖ్య వ్యవస్థాపకురాలు ఉపద్రష్ట అరుణ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ గుప్త, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెల గద్దర్, శేషగిరిరావు, వెంకటేష్ గౌడ్ ప్రత్యేక అతిథిగా ప్రముఖ గాయని మధుప్రియ, ఆత్మీయ అతిథులుగా నరసింహమూర్తి, నృత్య గురువులు ప్రతిభగౌడ్, అశ్విని ప్రియదర్శిని, భార్గవి గాయని పాల్గొంటారని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి బాటలో తెలంగాణ రాష్ట్రం

- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి 16 కోట్ల 12 లక్షల నిధులు-కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో అభివృద్ధి పనులకు 16 కోట్ల 12 లక్షల 62 వేలు మంజూరైనట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు .తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ సహకారంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహచర మంత్రులకు ధన్యవాదములు తెలిపారు. 12 కోట్ల 50 లక్షలతో ఏపీ ఏపీ ఎస్ ఈ బి కాలనీ నుండి బైరా ముల్ గూడా చెరువు వరకు వరద నీటి కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్టుగా తెలిపారు. అదే విధంగా శ్రీ రమణ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణానికి 89 లక్షల 37 వేలు, ఆర్ కె ఆర్ ఎంక్లేవ్ లో బీటీ రోడ్ మరమ్మత్తులకై 15 లక్షలు, భీమా నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 30లక్షలు ,అగ్రికల్చర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణాలకు 81 లక్ష,50 వేలు ,విజయదుర్గా కాలనీ సిసి రోడ్డు నిర్మాణానికి 35 లక్షలు ,శివ సాయి నగర్ సిసి రోడ్డు నిర్మాణానికి 25 లక్షలు ,దాతునగర్ రోడ్ నెంబర్ 1 ,వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 3 ,శ్రీరామ అయోధ్య కాలనీ శ్రీ రమణ కాలనీ ఫేస్ 1 లలో రోడ్ల నిర్మాణానికి 86 లక్షల 75 వేల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.

# జగ్‌నేకి రాత్‌ను పురస్కరించుకుని పాత బస్తీలో పర్యటించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రంజాన్ మాసంలో భాగంగా షబ్ -ఏ-ఖాదర్ జగ్‌నేకిరాత్‌ను పురస్కరించుకుని గురువారం రాత్రి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా నగర పోలీసు ఉన్నతాధికారులతో,సౌత్ జోన్ పోలీసు అధికార,సిబ్బందితోకల్సి పాత బస్తీలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, జగ్‌నేకి రాత్ పరిస్థితులను,పోలీసు బందోబస్తును ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా స్థానిక ప్రజలతో,దుకాణాదారులతో పరిస్థితుల గురించి అడిగితెలుసుకున్నారు.

# ఏర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జిల్లాలో అంగవైకల్యం,మానసిక రోగులకు ఇకపై యూనిక్ డిజబులిటీ ఐ.డి.కార్డు (యు.డి.ఐ.డి.)కార్డులు అందజేయడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం ఏర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలను డి.ఆర్.ఓ.తోకల్సి ఆయన సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని సదరం కేంద్రాన్ని పరిశీలించి కేంద్రంలో సత్వరమే మౌలిక వసతులు కల్పించి అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కేంద్రం ఇకపై యు.డి.ఐ.డి. కేంద్రంగా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యు.డి.ఐ.డి. సర్టిఫికేట్లు జారీ చేయుటకై హైదరాబాద్ జిల్లాకు ఐదు ఆసుపత్రులును ప్రభుత్వం కేటాయించిందని,అందులో ఉస్మానియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్,సరోజీనిదేవి కంటి ఆసుపత్రిలో అంధులకు,కోఠిలోని ఈ.ఎన్.టి. ఆసుపత్రి చెవిటి,మూగవారికి,నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు ,మానసిక రోగులకు ఏర్రగడ్డలోని ఆసుపత్రిలో సంబంధిత సమస్యసలతో బాధపడుతున్న వారికి అర్హత మేరకు సర్టిఫికేట్స్,కార్డులను అందించుటకు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలోని వివిధ సమస్యలతో ఉన్న వారు ఆన్‌లైన్‌లో యుడిఐడి ఫోల్డర్‌లో పూర్తి వివరాలను నమోదు చేసుకుని తదుపరి సమాచారం పిదప,సంబంధిత ఆసుపత్రులకు వెళ్ళి వైద్యులచే చూయించుకున్న తదుపరి అర్హత మేరకు సర్టిఫికేట్లు,కార్డులు అందుతాయన్నారు. పేషంట్ వెయిటింగ్ హాల్లో తాగునీరుతోపాటు సీలింగ్ ఫ్యాన్స్‌ను ఏర్పాటు చేయాలని,ఆసుపత్రికివచ్చే మానకకిక రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.ఈ.వెంకటచారి,ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనిత,మండల తహసిల్దార్ పద్మ సుందరితోపాటు వివిధ విభాగాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్స్ లో నివాసముండే ముస్లిం సోదరులు రహీం,ఆరిఫ్ గారి నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. వారితోపాటు సహారా ఎస్టేట్స్ సంక్షేమ సభ్యులు జానీ బాయ్, రాఘవేంద్ర, రవిచంద్ర, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డితో కలిసి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదలకు ఆపత్కాలంలో ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. 125 గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితి బాగా లేక ఆయన కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసారు. వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అల్లుకుటూర్ ముత్తు స్వామికి రూ. 2,00,000 ఎల్ఓసీ మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనము




మియాపూర్,మేజర్ న్యూస్ : శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయిగారు జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లతగారు తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్ శ్రీ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి శ్రీ కటకం వెంకటరామశర్మ, ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారులు హజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ “ ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప జేస్తుంటాడు” అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, %+.ఎ%. రావు, సత్యనారాయణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# బంగారు చైన్‌ను చోరికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన హుమాయున్‌నగర్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబస్టాప్ చివరి పాయింట్‌వద్ద బస్సు దిగుతున్న ఓ వ్యక్తి మెడలోనుంచి చాకచక్యంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మూడున్నర తులాల బంగారు చైన్,లాకెట్‌ను తస్కరించిన నిందితుల్లో ఓ నిందితుడిని హుమాయున్‌నగర్ పోలీసులు అరెస్టుచేసి,అతనివద్దనుంచి మూడు బంగారు చైన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....నల్గొండ జిల్లాకు చెందిన ఎం. మోహన్‌రెడ్డి,తమ బంధువుల దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు నల్గొండ జిల్లాలో ఆర్టీసి బస్సు ఏక్కి,ఎల్.బి.నగర్‌లోని సాగర్ రోడ్డు బస్టాండ్‌లో దిగాడు. అక్కడినుంచి మెహిదీపట్నంకు మరో బస్సులో ఏక్కి మెహిదీపట్నం చివరి బస్ స్టాప్‌లో దిగుతుండగా,కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బస్సులోకి గుంపుగా చొరబడి,రెప్పపాటులో బాధితుడి మెడలోనున్న మూడున్నర తులాల బంగారు చైన్‌ను లాక్కొని పరారీ అయ్యారని డి.సి.పి. తెలిపారు. బస్సునుంచి కిందికి దిగి మెడలోనున్న బంగారు చైన్ కనబడకపోయేసరికి,వెంటనే బాధితుడు హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదును అందుకున్న తమ పోలీసులు రంగంలోకి దిగి,నిందితులకోసం గాలిస్తుండగా, విజయనగర్ కాలనీలో నాంపల్లి మాంగార్‌బస్తీకి చెందిన ఏ-1 నిందితుడు లక్ష్మణ్ రాథోడ్ (31) బంగారు చైన్‌ను అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితుడినుంచి మూడున్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని,నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసును అదనపు డి.సి.పి.ఎక్బాల్ సిద్దిఖీ ఆదేశాలమేరకు, ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి.కె. విజయ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో,హుమాయున్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మల్లేష్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జి. బాలకృష్ణల ఆధ్వర్యంలో డి.ఎస్.ఐ. అహ్మద్ పాష,పి.ఎస్.క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి.ప్రత్యేకంగా హుమాయున్‌నగర్ క్రైమ్ పోలీసులకు తగిన రికార్డును అందజేస్తామన్నారు.

## హిందువులందరూ ఇళ్లపై కాషాయ జెండా ఎగరవేయాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 28) హిందూ బంధువులందరూ తెలుగు నూతన సంవత్సరం రోజున తమ ఇండ్లపై కాషాయపు జెండాను ఎగరవేయాలని శంకర్పల్లి బిజెపి సీనియర్ నాయకులు బీర్ల సురేష్ అన్నారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగాది పండగ రోజున ఉదయం 10 గంటలకు శంకర్పల్లి పట్టణ ప్రధాన కూడలిలో కాషాయ పతాకరోహణం ఎగరవేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హిందువులకు ఉగాది పండుగనే నూతన సంవత్సరమని, ప్రతి ఒక్కరు ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## 'ఇండియా కథలు.. అమెరికా వెతలు' చెప్పిన డా.సరోజన బండ!




ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్ ఃపాఠ్యపుస్తక రచన ఎలా ఉండాలనే అంశంపై గొప్పపరిశోధనలు చేసి ప్రభుత్వాలను కదలించిన రచయిత్రి, ఉపాధ్యాయిని డా.సరోజన బండ.రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణాసంస్థ,ప్రాథమిక విద్యాపథకం,ఉన్నతస్థాయి విద్యా అధ్యయన సంస్థలో పనిచేసిన అనుభవాలు డా.సరోజన బండ సొంతం!ఇప్పటివరకు 11పుస్తకాలను వెలువరించిన డా.సరోజన బండ 12వ పుస్తకాన్ని మన ముందుకు తీసుకువచ్చారు. ఇండియా కథలు అమెరికా వెతలు-శీర్షికన ఈ వ్యాససంకలనం వెలువడింది. దీంట్లో తన అమెరికాలో గడిపిన రోజులను , అనుభూతులను , అమెరికా వైభవాన్ని సమ్మోహనం చెంది యాత్రావిశేషాలుగా ఈ పుస్తకాన్ని తీసుకువచ్చారు. 223పేజీల్లో25వ్యాసాలు ఉన్నాయి.మొదటి వ్యాసాలు రచయిత్రి తన బాల్యం,పాఠశాల జీవితం, కుటుం బసంబంధాలతో పాటు నేటి ,విద్యావ్యవస్థ ,ఆరోగ్యం, ఆధునిక జీవితాల గూర్చితన అభిప్రాయాలను ,స్వీయ జీవితాన్ని రాసారు. అమెరికాలోని విద్యావ్యవస్థ, స్త్రీహోదా,ఆరోగ్యం,అమెరికా లోని సామాజిక, రాజకీయ జీవితాలు.పర్యాలకాలను వివరించారు. మనదేశంలో సామాజిక,సాంస్కృతిక జీవితం, విద్య,ఆరోగ్యస్థితులు మారాలని రచయిత్రి ఆకాంక్షించారు. అమెరికా అనుభవాలను తనదైన దృష్టికోణంలో మనముందుంచారు రచయిత్రి డా.సరోజన బండ. మన తెలుగు రాష్ట్రాల్లో సాంస్కృతిక ,సాహిత్య పరిస్థిలను తనదైన విమర్శతో నిస్సంకోచంగా తన అభిప్రాయాలను తెలిపారు. అమెరికాలోని తన కూతురు అపర్ణకడారి దగ్గర ఉండి రచయిత్రి అమెరికాను చూసి యాత్రాఅనుభవాలను వివరించారు. అమెరికా ముఖచిత్రాన్ని తన అక్షరాలతో మనముందు దశ్యమానం చేసేందుకు తన వంతు కృషిచేసారు డా.సరోజన బండ. తన అభిప్రాయాలతో మనం ఏకీభవిస్తామా?లేదా? అనే ప్రశ్న కాకుండా తన 70సంవత్సరాల ఇండియా అందునా తెలుగునేలపై జీవన అనుభవాలు, 15సంవత్సరాలు అమెరికా అనుభవాలను రచయిత్రిగా తను రాయకుండా ఉండలేని పరిస్థితుల్లో తన భావావేశాన్ని మనముందు పరిచారు రచయిత్రి డా.సరోజన బండ!

## క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన ముగ్గురు నిందితులను ప్రత్యేకంగా చిక్కడపల్లి పోలీసులతోకల్సి నగర టాస్క్‌ఫోర్స్ ఎ ో లీ ్ స ు ల ు పట్టకుని,వారివద్దనుంచి రూ.2,48,200ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మహ్మద్ ఫిరాసత్ అలీ,నితిన్‌కుమార్,వికాస్ అగర్వాల్‌లుకల్సి నిషేధిత ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆటను నిర్వహిస్తున్నారు. ఈ ముగ్గురిలో మహ్మద్ ఫిరాసత్‌అలీ సబ్ బ్రోకర్,మరో ఇద్దరు అయిన నితిన్ కుమార్,వికాస్ అగర్వాల్‌లుకల్సి గుట్టుచప్పుడుగా రెయిన్‌బజార్,మూసారాంబాగ్,దోమల్‌గూడ ప్రాంతాల్లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య పార్కు ప్రాంతంలో ఈ ముగ్గురు నిందితులు అనుమానస్పదంగా వెళ్లుతుండగా, వారిని పట్టుకుని విచారిస్తే, నేరాన్ని అంగీకరించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఆ ముగ్గురు నిందితులనుంచి రూ.2,48,200ల నగదు,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఎస్.ఐ.లు కె. నర్సింహులు,ఎం. మహేష్,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్,సిబ్బందితోపాటు చిక్కడపల్లి పోలీసులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యాదయ్య



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 28 ) : చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య షాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన.35,04,060/- రూపాయలు ముప్పైఐదులక్షల నాలుగువేలఅరవై విలువ గల 35 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.అనంతరం షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన .18,43,000/- రూపాయలు పద్దెనిమిదిలక్షల నలభైమూడువేలు విలువ గల 42చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడ మాజీ జెడ్పీటీసీ. మాజీ సర్పంచ్. తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ మచ్చ సుధాకర్ రావు గారి జన్మ దిన వేడుకలు



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్.(. మార్చి 27):. మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ మచ్చ సుధాకర్ రావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పడ కంటి వెంకటేష్. చౌదరి గూడ మాజీ సర్పంచ్ గూడ వెంకట స్వామి. తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం ఉపాధ్యక్షుడు. గున్నాలా. చంద్రశేఖర్. ఆర్య వైశ్య. సంఘం అధ్యక్షుడు ఆ కారం చెందు. సద్గురు. మల్లేష్. వర్కల వెంకటేష్. పాల్వాయి శ్రీనివాస్. రాము. ఏ కే శ్రీనివాస్. చెంద్రమౌళి. తదితరులు పాల్గొన్నారు.

# మోకిల పోలీస్ స్టేషన్ కు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

### -టంగుటూరు భూవివాదం విషయంలో పోలీసుల విచారణకు హాజరు

### -ఏసిపి రమణ గౌడ్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డిని విచారించిన పోలీసులు



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 28) ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి మోకిల పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఏసిపి రమణ గౌడ్ ఆధ్వర్యంలో మోకిలా సిఐ వీరబాబు జీవన్ రెడ్డిని విచారించారు. శుక్రవారం రోజున ఆయనను శంకర్పల్లి మండలంలోని టంగుటూరు భూ వివాదం కేసులో పోలీసులు విచారించారు. టంగుటూరులోని తన సొంత భూమి సుమారు 56 ఎకరాలను మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబీకులు కబ్జా చేశారని సామ దామోదర్ రెడ్డి మే 27 2024 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సా మ దామోదర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో పాటుగా ఆయన భార్య రజిత, తల్లి రాజుబాయ్ లపై కేసు నమోదు చేశారు. అయితే ఇటీవలే జీవన్ రెడ్డి భార్య రజిత, తల్లి రాజుబాయ్ లకు హైకోర్టులో బెయిల్ వచ్చింది. కానీ జీవన్ రెడ్డికి హైకోర్టు బెల్ ఇవ్వకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు జీవన్ రెడ్డిని అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ కేసు విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయనకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జీవన్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆర్డర్ కాపీ తో మోకిలా పోలీస్ స్టేషన్కు వచ్చారు. పోలీసులు ఆయనను సుమారుగా మూడు గంటల పాటు విచారించారు. సామ దామోదర్ రెడ్డికి చెందిన 170 ఎకరాలలో ఎంత భూమిని కొనుగోలు చేశారని, ఏ సంవత్సరంలో ఎవరెవరిపై ఎంత భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అని, ఎక్కడ భూమిని ఎంత రేటుకు కొనుగోలు చేశారని జీవన్ రెడ్డిని పోలీసులు ఆరా తీసినట్లు సమాచారం. ఇద్దరి మధ్య ఏర్పడిన వివాదం తదితర విషయాలపై జీవన్ రెడ్డిని పోలీసులు విచారించారని తెలిసింది. ఈ విషయంలో అవసరమైనప్పుడు విచారణకు హాజరుకావాలని, పోలీసులకు సహకరించాలని ఆయనకు తెలిపారు.

నేను ఏ భూమిని కబ్జా చేయలేదు : మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి...

తాను ఏ భూమిని కబ్జా చేయలేదని , సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలీసులకు సహకరించేందుకే తాను పోలీస్ స్టేషన్కు రావడం జరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ తో పోలీస్ స్టేషన్కు వచ్చాను అని, రాజకీయ వేధింపులతోనే, తనపై కేసు నమోదు అయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే భూములను కబ్జా చేస్తారని, విచారణ విషయంలో పోలీసులు ఎన్నిసార్లు పిలిచిన సహకరిస్తారని ఆయన అన్నారు.

## హైడ్రా కమిషనర్ ను కలిసిన దూబే కాలనీవాసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని దూబే కాలనీ లోని 10 మీటర్ల రోడ్డును లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డుకు అనుసంధానం చేయాలని దూబే కాలనీవాసులు హైడ్రా కమిషనర్‌ను కోరారు. శుక్రవారం దూబే కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను సికింద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దూబే కాలనీ 111 సర్వే నెంబర్ లోని 10 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, కొన్ని సార్లు రోడ్డు రద్దీగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డుకు తమ కాలనీ రోడ్డుకు అనుసంధానం చేస్తే ప్రయాణం సాఫీగా సాగేందుకు వీలుంటుందని కోరారు. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో కాలనీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కాలనీ వాసులు ఉన్నారు.